నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అన్నమయ్య
గురువారం | 10 జులై 2025
పేజీలు 8





## టిడిపికి నమ్మకమైన వ్యక్తులే

# పదవులకు అర్హులు

- చిట్వేలు మండలంలో కార్యకర్తల మనోభావాల మేరకే నిర్ణయం
- కష్టపడ్డ వారికి పదవులు ఇస్తే నే పార్టీ బలోపేతం
- సంస్థాగత పరిశీలకులు క్షేత్రస్థాయిలో ఎందుకు పర్యటించడం లేదు
- కాకర్ల నాగార్జున మండల అధ్యక్ష పదవికి అర్హుడు
- ఇప్పటికే అక్రమ ఇసుక,మట్టి,భూ కబ్జాలతో టీడీపీని టార్గెట్ చేస్తున్నారు
- ఎవరో చేస్తున్న తప్పులకు టీడీపీ నాయకులు తల వంచుకోవాలా?





**చిట్వేలు,మేజర్ న్యూస్:** ఎవరో చేస్తున్న తప్పులకు అందరూ టిడిపి నాయకులకు చెడ్డపేరు వస్తుందని, సంస్థాగత ఎన్నికలను కూడా పక్కదారి పట్టించేలా, పార్టీ నియమ నిబంధనలు, మార్గదర్శకాలు పట్టించుకోకుండా వ్యవహరిస్తే భవిష్యత్తులో టిడిపికి ఇబ్బందులు తప్పవని చిట్వేలి ఆర్ అండ్ బి అతిథి గృహంలో జరిగిన మండల స్థాయి టిడిపి కార్యకర్తల సమావేశంలో టిడిపి నాయకులు కస్తూరి విశ్వనాథ్ నాయుడు, పంతగాని నరసింహ ప్రసాద్, కేకే చౌదరి, విశ్వేశ్వర నాయుడు తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరో కొందరు చేస్తున్న మట్టి, ఇసుక, భూకబ్జాలకు తెలుగుదేశం పార్టీలో ఉన్న అందరికీ చెడ్డ పేరు వస్తుందని, ఇది ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో పార్టీకి తీవ్ర నష్టం వాటిల్లుతుందని వారు తెలియజేశారు.

**టీడీపీ నమ్మకస్తులకే పదవులు పొందే అర్హత...**

40 ఏళ్లుగా టిడిపి నే నమ్ముకున్న కుటుంబాలు ఉన్నాయని, ఎన్ని కష్టనష్టాలు వచ్చినా పార్టీని ఎప్పుడు వీడలేదని, అలాంటి కుటుంబాలలోని వ్యక్తులకు, పార్టీకి నమ్మకస్తుడిగా ఉన్న వ్యక్తులకు సంస్థాగతంగా బాధ్యతలను అప్పగిస్తే పార్టీ బలోపేతంతో పాటు భవిష్యత్తులో విజయతీరాలకు చేరే అవకాశం ఉంటుందని, తామంతా అలాంటి వ్యక్తులకే పదవులు ఇవ్వాలని మద్దతు ఇస్తున్నామనీ, భవిష్యత్తులో కూడా టిడిపిని బలోపేతం చేయగల వ్యక్తులకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని,అందుకే తాము కార్యకర్తల అభిప్రాయాల మేరకు అధిష్టానం కు సమాచారం ఇచ్చేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేశామని, కావున చిట్వేలి మండలంలో నాయకులు కార్యకర్తలు అభిప్రాయాల మేరకు మిగతా 2లో

పుల్లంపేట మండలంలో

## సుపరిపాలనలో తొలి అడుగు

### -డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించిన ముక్కా

2లో



## నిరంతరం ప్రజలతో మమేకమవుతూ...

- -డిబిఎన్ పల్లెలో సుపరిపాలన తొలి అడుగు
- -ప్రతి ఇంటి సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం
- -రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు

**రాజంపేట, మేజర్ న్యూస్:** ప్రతినిత్యం ప్రజలతో మమేకమవుతూ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకు వెళుతూ, సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు నిర్వహిస్తున్నారు. బుధవారం డిబిఎన్ పల్లె నందు ఇంటింటికి సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమంలో తెలుగు తమ్ముళ్లతో కలిసి రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ చమర్తి జగన్‌మోహన్‌రాజు పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే మా బాధ్యతగా, భవిష్యత్తులో మిగతా 2లో



సూర్య
www.suryaa.com
గురువారం
10 జులై 2025

## పట్టణంలో ప్లాస్టిక్ కవర్ల వాడకంపై రైడ్స్



**రాజంపేట రూరల్, మేజర్ న్యూస్:** రాజంపేట పట్టణంలోని పలు దుకాణాల్లో వార్డు శానిటేషన్ మరియు పర్యావరణ కార్యదర్శులు, కమిషనర్ జి శ్రీనివాసులు ప్లాస్టిక్ కవర్ల నిషేధం పై రైడ్స్ నిర్వహించారు. ఉస్మాన్ నగర్ పరిధిలోని హెూటల్లు, చికెన్ షాపులు పలు దుకాణాల్లో ఈ రైడ్స్ నిర్వహించి రాజంపేట పట్టణంలో ప్లాస్టిక్ వాడకం ఆపేయాలని దానికి బదులుగా బయోడేబుల్ ప్లాస్టిక్ ని వాడాలని దుకాణ షాపుల యజమానులకు సూచించారు. పర్యావరణ కాలుష్యాన్ని కలిగించే ప్లాస్టిక్ ని వాడకుండా నగరవాసులు కూడా తమ వంతు బాధ్యతగా ఉండాలని ఆయన తెలియజేశారు.

## ప్రభుత్వ కార్యాలయ ఆకస్మిక తనిఖీలు



**నందలూరు మేజర్ న్యూస్:** నందలూరు మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు అయినటువంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను మరియు అంబేద్కర్ గురుకుల పాఠశాల లో బుధవారం మండల పరిషత్ అధికారి మరియు ఉప మండల పరిషత్ అధికారి తో కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ కార్యాలయాల్లో వారి పనితీరు అక్కడ ఉన్నటువంటి తనిఖీలు నిర్వహించి పూర్తి వివరాలు తెలియచేయాలన్న ఆదేశాల మేరకు మేము వాటిలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను మరియు అంబేద్కర్ గురుకుల పాఠశాలను పరిశీలించడం జరిగింది ఇందులో వారి పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది. అధికారులు తమ విధులు సక్రమంగా చేయడం జరుగుతుందని ఎంపీడీవో రాధాకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో సునీల్ కుమార్, వైద్యాధికారి శరత్ కమల్ లు పాల్గొన్నారు.

## సింగల్ విండో అధ్యక్షులుగా గాలివీటి సురేందర్ రెడ్డి, అయోధ్య పురం భాస్కర్ రెడ్డి




**రామాపురం మేజర్ న్యూస్:**మండలంలోని సరస్వతి పల్లి కొలిమివాళ్ళపల్లి సింగల్ విండో అధ్యక్షులుగా గాలివీటి సురేందర్ రెడ్డి, అయోధ్య పురం భాస్కర్ రెడ్డిలను ప్రభుత్వం నియమించింది. సరస్వతి పల్లి సింగల్ విండో అధ్యక్షునిగా మండలంలోని చిట్లూరు గ్రామం కు చెందిన గాలివీటి సురేందర్ రెడ్డి డైరెక్టర్లుగా పి నాగేంద్ర, నాగార్జున లు నియమితులు కాగా కొలిమి వాళ్ళ పల్లె సింగల్ విండో అధ్యక్షునిగా అయోధ్య పురం భాస్కర్ రెడ్డి, డైరెక్టర్లుగా నెరసుపల్లి సహదేవరెడ్డి, చంద్రశేఖర లు నియమితులయ్యారు.

## మైనర్ పిల్లలకు ద్విచక్ర వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కఠిన చర్యలు తప్పవు



**రామాపురం మేజర్ న్యూస్:** మైనర్ పిల్లలకు ద్విచక్ర వాహనాలు ఇస్తే వారి తల్లిదండ్రుల పైన చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని రామాపురం ఎస్ఐ వెంకట సుధాకర్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన అన్నమయ్య జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రాయచోటి డిఎస్పి సూచనలతో లక్కిరెడ్డిపల్లి సీఐ కొండారెడ్డి ఆధ్వర్యంలో పలు వాహనాలను తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో మైనర్లు ద్విచక్ర వాహనాలు నడుపుతూ పట్టు పడ్డారని వారికి తగు కౌన్సెలింగ్ ఇచ్చామన్నారు. మైనర్ పిల్లలకు వాహనాలు ఇస్తే వారి తల్లిదండ్రుల పైన తీవ్రమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

## కష్టానికి తగిన వేతనం ఇవ్వాలి అంగన్వాడి టీచర్లు వినతి



**చిన్నమండెం మేజర్ న్యూస్:** చిన్నమండ మండలంలోని 13 గ్రామపంచాయతీలో గల 74 అంగన్వాడి కేంద్రాల్లో పనిచేస్తున్నటువంటి టీచర్లు హెల్పర్లు కలిసి చిన్నమండెం గవర్నమెంట్ హాస్పటల్ నుండి తాహిల్దార కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి సమ్మెకు దిగినట్లు అంగన్వాడి యూనియన్ లీడర్లు తెలిపారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు పడుతున్నటువంటి కష్టానికి తగ్గిన జీతాలు ఇవ్వలేదని కనీసం జీతం 26వేల కు పెంచాలని వారు ఈ కార్యక్రమంలో తాసిల్దారు వారికి వినతిపత్రం అందించారు వినతి పత్రం అందించారు ఇలా ప్రభుత్వం మా ఆవేదన గమనించి అంగన్వాడి ఉపాధ్యాయులను ఎల్పర్ల కు తగిన జీతభత్యాలు ఇవ్వాలని వారు కోరారు.

## కలెక్టర్‌ను కలిసిన ఏపీ జెఏసి అమరావతి రాష్ట్ర చైర్మన్



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** బుధవారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్లో అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరిని ఏపీ జెఏసి అమరావతి రాష్ట్ర చైర్మన్, రెవిన్యూ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బొప్పరాజు వెంకటేశ్వర్లు జిల్లా కలెక్టర్ తో ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు, రెవెన్యూ అధికారులు మరియు సిబ్బంది సమస్యలపై వివిధ అంశాలు చర్చించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు, రాయచోటి తాసిల్దార్ నరసింహా కుమార్, అన్నమయ్య జిల్లాలోని వివిధ మండలాల తాసిల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

## పుల్లంపేట మండలంలో సుపరిపాలనలో తొలి అడుగు

**పుల్లంపేట, మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, కడప జిల్లా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి ఆధ్వర్యంలో పుల్లంపేట మండలంలో డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించడము జరిగింది. పుల్లంపేట మండలంలోని టి.కమ్మ పల్లి, ఎగువ రెడ్డిపల్లి, ఆర్. ఉప్పరపల్లి, గొల్లపల్లి, ఆర్ వడ్డిపల్లి, అప్పయ్య రాజుపేట, సీతారాంపేట, అనంతంపల్లి, రెడ్డిపల్లి పేట గ్రామాలలో విస్తృతంగా పర్యటించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన పథకాలను తెలియజేస్తూ, గ్రామాల్లో ఉన్న సమస్యలను తెలుసుకుంటూ, కొన్ని సమస్యలను అక్కడి నుంచే అధికారులకు ఫోన్ చేసి పరిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కాపెర్ల. చంద్రశేఖర్ నాయుడు, ఎక్స్ మార్కెట్ కమిటీ చైర్మన్ రామచంద్రయ్య నాయుడు, మాజీ మండల అధ్యక్షులు కృష్ణమ నాయుడు, బత్తిన వేణుగోపాల్ రెడ్డి,కుప్పాల రామకృష్ణయ్య, మల్లికార్జున కొండేటి చెంగయ్య,జి.కే వెంకట సుబ్బారెడ్డి, సింగమల రెడ్డయ్య రెడ్డి, పసుపులేటి వెంకటరమణ, కాకర్ల ప్రభాకర్, మాదినేని బలరామ నాయుడు, సీనియర్ నాయకులు సంజీవ్ గాంధీ నాయుడు, అణపాల చంద్ర, ఉమ్మడి నరేంద్ర, బోడ వెంకటరమణ, పోలు ప్రేమ కుమార్, నరసాపురం సుబ్బన్న, మహిళా నాయకురాలు సౌభాగ్యవతి, నాగినేని వెంకటేష్, పోలేపల్లి హేమంత్ కుమార్, పసుపులేటి రమణ, మరియు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నిరంతరం ప్రజలతో మమేకమవుతూ



**(మొదటి పేజీ తరువాయి)**మరింత మెరుగైన పాలన కోసం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వంలో చేస్తున్న సంక్షేమ పథకాలను అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ ఇంకా భవిష్యత్తులో మరెన్నో సంక్షేమ పథకాలను మన రాష్ట్ర సీఎం చేపట్టబోయే ప్రతి పథకాలను ప్రజలకు అర్థమయ్యే విధంగా వివరించడం జరిగినది. అంతేకాకుండా 2047 సంవత్సరానికి ప్రపంచ పటంలో అమరావతి మొదటి స్థానంలో నిలబడే దానికి ఇప్పుడిప్పుడే అడుగులు పడుతున్నాయని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల టిడిపి రూరల్ అధ్యక్షుడు గన్నె సుబ్బ నరసయ్య నాయుడు, మాజీ టిడిపి మండల అధ్యక్షులు బాపనయ్య నాయుడు, కమ్మ సంఘం అధ్యక్షుడు శివ నారాయణ చౌదరి, టిడిపి ఉపాధ్యక్షుడు సతీష్ రాజు, కళాధర్, వెంకటేశ్వర్ల నాయుడు, ముల్లగూరి మని, పరశురాం నాయుడు, సిద్ధిక్, పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

## టీడీపీకి నమ్మకమైన వ్యక్తులే పదవులకు అర్హులు

**(మొదటి పేజీ తరువాయి)** సంస్థాగత పదవులను ఎంపిక చేయాలని వారు తెలియజేశారు.

**కాకర్ల నాగార్జునకే మా మద్దతు...**

చిట్వేలు మండలం టీడీపీ అధ్యక్షునిగా ఎన్నో సంవత్సరాలగా తెలుగుదేశం పార్టీ విధేయినిగా పనిచేస్తున్న , పార్టీకి నమ్మకంగా ఉన్న కుటుంబం నుండి కాకర్ల నాగార్జున మండల టిడిపి అధ్యక్ష పదవి పొందేందుకు అర్హుడని, ఎక్కడైనా అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా టిడిపి పార్టీకి పనిచేస్తూ, టిడిపి నియమ నిబంధనలను పాటించే వ్యక్తులకే పదవులు కేటాయించాలని, అలాంటి వ్యక్తులకే తాము మద్దతు ఇస్తున్నామనీ, నియోజకవర్గ పరిశీలకులు, మండల పరిశీలకులు కార్యకర్తలు నాయకులు అభిప్రాయాలను గౌరవిస్తూ నిర్ణయం తీసుకోవాలని టిడిపి నాయకులు తెలియజేశారు.

**మండల, నియోజకవర్గ స్థాయి అబ్జర్వర్లు ఎక్కడ?**

రైల్వే కోడూరు నియోజకవర్గంలో నియోజకవర్గ, మండల స్థాయి అబ్జర్వర్లు ఎక్కడ నాయకులు ప్రశ్నించారు. నియోజకవర్గంలో సంస్థాగత ఎన్నికలను జోరుగా కొనసాగిస్తుంటే,రైల్వే కోడూరు నియోజక వర్గం లో మాత్రం చాలామంది అబ్జర్వర్లు ఇక్కడికి రావడానికి ఇష్టపడడం లేదని, అంటే దీని వెనక ఉన్న మతాలు ఏమిటని వారు ప్రశ్నించారు. మరి సంస్థాగత ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించి, పార్టీ ఆదేశాలను ప్రతి ఒక్కరూ పాటించాల్సిందేనని, అలా కాకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే భవిష్యత్తులో పార్టీ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని, అలాంటి అవకాశం ప్రతిపక్షాలకు ఇవ్వకూడదు అనే ముఖ్య ఉద్దేశంతో తెలుగుదేశం కుటుంబ సభ్యులకు మాత్రమే సంస్థాగతంగా పదవులు లభించే లా తాము మద్దతు పలుకుతున్నామని తెలియజేశారు. ఇప్పటికైనా అబ్జర్వర్లు క్రింది స్థాయిలో ప్రతి ఒక్కరిని సంప్రదించి సరైన నిర్ణయం తీసుకోవాలని,ఆ నిర్ణయం పార్టీకి, కార్యకర్తలకు ఇది జరిగేలా ఉండాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
గురువారం
10 జులై 2025





## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్‌కు శుభాకాంక్షలు తెలిపిన బిజెపి సోషల్ మీడియా కుంభకోణం సాయి

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** విజయవాడలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా పివిఎన్ మాధవ్ పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా యువనేత సోషల్ మీడియా నియోజకవర్గం కన్వీనర్ కుంభకోణం సాయి ఆచారి, ప్రశాంత్ రెడ్డి అధ్యక్షులను కలిసి శుభాకాంక్షలు తెలియజేసి వారి సారథ్యంలో పార్టీ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని మీడియాకు తెలియజేయడం జరిగినది.

## ఏపీఎండీసీ సంస్థలో దేశ వ్యాప్త సమ్మె విజయవంతం




**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా భారత దేశ వ్యాప్తంగా ఈరోజు కేంద్ర కార్మిక సంఘాలు ఒక్క రోజు సమ్మెకు పిలుపు ఇవ్వడం జరిగినది, ఈ పిలుపులో భాగంగా ఏపీఎండీసీ సంస్థ నందు ఉన్న సీఐటీయూ, ఏఐటీయూసీ నాయకత్వం సమ్మె చేయుటకు నిర్ణయించి ఈరోజు భారీ ఎత్తున పనులు నిలుపుదల చేసి కార్మికులు స్వచ్ఛందంగా ఒక్క రోజు లాస్ ఆఫ్ పే వేసుకుని విధులకు హాజరు కాకుండా సమ్మె ను విజయవంతం చేశారు, ఈ కార్యక్రమం లో త్రివేణి, ఏపీఎండీసీ కార్మికులు పాల్గొన్నారు, ఉదయం సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్, ఏ టి సి జిల్లా అధ్యక్షులు, ఎం గంగాధర్, ఆధ్వర్యంలో ఏపీఎం డిసి ఆవరణలో భారీ ఎత్తున ఎర్రజండాలతో ప్రదర్శన జరిగింది. ఏపీ ఎండిసీ అవుట్ సోర్స్ ట్రైనీ పోరాట కమిటీ, ఏపీఎండిసీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్, వర్కర్స్ యూనియన్, ఏపీఎంసీ ఎంప్లాయిస్ యూనియన్, త్రివేణి కార్మిక సంఘాలు సమ్మెలో పాల్గొన్నాయి.ఈ సమ్మెకు ప్రైవేట్ లారీ ఓనర్స్ %డ%డ్రైవర్స్ అసోసియేషన్ వారు సంపూర్ణ మద్దుతు ప్రకటించి సమ్మెలో స్వచ్ఛందంగా పాల్గొని సమ్మెను విజవంతం చేశారు.

## సార్వత్రిక సమ్మె రైల్వే కోడూరులో విజయవంతం

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు మండలంలో వేతనాలు పెంచాలంటూ అంగన్వాడీలు పారిశుద్ధ కార్మికులు సార్వత్రిక సమ్మెను నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎంపీడీవో కార్యాలయం నుండి బస్టాండ్ వరకు భారీగా ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మిక నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వేతనాలను పెంచి కార్మికులను పారిశుద్ధ కార్మికులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా స్థానిక ఎస్సై లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా కట్టుదిట్టంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎన్ జి ఓ అధ్యక్షులు ఓబులేసు, సిపిఐ, సిపిఎం, బి కె యం యు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# ఘోర రోడ్డు ప్రమాదం : ఇద్దరు దుర్మరణం

**రాజంపేట క్రైమ్, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా రాజంపేట అశోక గార్డెన్ సమీపంలో బుధ వారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.ఈ ప్రమాదంలో ఎదురు ఎదురుగా వస్తున్న రెండు కార్లు డీ కొనగా,రాజంపేట నుంచి తిరుపతికి వెళుతున్న పీలేరు కు చెందిన పి రాజా గోపాల్, తిరుపతికి చెందిన ఎం సుబ్రమణ్యం యాదవ్ ఇద్దరు దుర్మరణం పాలయ్యారు. మృతి చెందిన ఇద్దరు రాజంపేట కోర్టులో వాయిదా కోసం వచ్చి తిరిగి వెళుచుండగా ఘటన చనిపోయిన ఇద్దరు అడ్వకేట్ లగా సమాచారం.పి కుమార స్వామి,హాసిని, శంకరమ్మ,వెంకటేశ్వర రెడ్డి,శైలజ,విజయ వర్ధన్ రెడ్డి అనే మరో ఆరు మందికి స్వల్ప గాయాలయ్యాయి. గాయాలైన వారు మంచాల గడ్డ నంద్యాల జిల్లాకు చెందిన వారిగా సమాచారం. గాయాలైన వారిని రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స నిర్వహించారు. ప్రమాద ఘటన నుంచి కిలోమీటర్ మేర వాహనాలు రాకపోకలు





స్తంభించడంతో స్పందించిన రూరల్ పోలీసులు ట్రాఫిక్ క్లియర్ చేసి మృతదేహాల్ని పోస్టుమార్టం నిమిత్తం రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రూరల్ పోలీసులు కేసు ఫైల్ చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మహిళల జోలికొస్తే వైసీపీ మూల్యం చెల్లించుకోక తప్పదు

– జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మైఫోర్స్ మహేష్ హెచ్చరిక

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు దేశమంతా అసహ్యించుకునే స్థాయికి వైఎస్ఆర్సిపి నాయకులు దిగజార్చుతున్నారని,మహిళలను కించపరుస్తూ వైఎస్ఆర్సిపి నాయకుల వ్యాఖ్యలు చూస్తే సిగ్గేస్తోందని జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ మైఫోర్స్ మహేష్ విమర్శించారు.బుధవారం జనసేన పార్టీ కార్యాలయంలో వీర మహిళలతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మైఫోర్స్ మహేష్ మాట్లాడుతూ గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సతీమణి గురించి ఎంతో దారుణంగా మాట్లాడారని,దీంతో గత ఎన్నికల్లో ప్రజలు 11 సీట్లకు పరిమితం చేశారని విమర్శించారు.ఇప్పటికైనా వారు తమ విధానాలని మార్చుకోకుండా ప్రతినిత్యం ప్రెస్ మీట్లు పెట్టడం,మైకు దొరకగానే అసభ్యపదజాలంతో రెచ్చిపోవడం మహిళలపై జిగుప్సాకరమైన వ్యాఖ్యలు చేయడం,మహిళల వ్యక్తిత్వాన్ని అవమానించేలా వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమన్నారు.పనిగా పెట్టుకుని వైఎస్ఆర్సిపి నాయకులు ప్రవర్తిస్తున్నారని,ఈ సంస్కృతి మారకపోతే భవిష్యత్తులో ఈ వైఎస్ఆర్సిపి పార్టీ,నాయకులు మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.మీకు ఓటు వేసిన జనమే మిమ్మల్ని చూసి ఛీత్కరించే పరిస్థితి వస్తుందని,ప్రజలు ఇంత పెద్ద ఎత్తున తిరస్కరించిన మీరు



ఇంకా మీ భాష,మహిళల పట్ల మీరు ప్రవర్తిస్తున్న తీరు మారకపోవడం శోచనీయమన్నారు.రాజకీయాల్లో హుందాతనాన్ని గౌరవాన్ని పూర్తిగా చెరిపేసేవారు రాజకీయాలలో ఉంటే ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడే అవకాశం ఉందన్నారు.ఇప్పటికైనా వైసిపీ నాయకులు తమ తీరును మార్చుకొని,రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని మైఫోర్స్ మహేష్ హితవు పలికారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ చిత్తూరు జిల్లా లీగల్ సెల్ ప్రెసిడెంట్ అమర నారాయణ,జనసేన పార్టీ సీనియర్ నాయకులు సద్దికూటి హరినాథ్,రమణ,రెడ్డి ప్రసాద్,లక్ష్మీపతి, సాంబశివ, పవన్ కుమార్,వీర మహిళ నాయకురాలు శోభా,సునీత, మాలతి,రమేష్,జయశ్రీ,జనసేన పార్టీ యువ నాయకులు దామోదర్, దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచండి : స్పెషలాఫీసర్ అమర్నాథ్ రెడ్డి

**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె మండల కేంద్రం లోని గిరిజన గురుకుల పాఠశాల పనితీరు సక్రమంగా లేక విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉండడం పై స్పెషల్ ఆఫీసర్ అమర్నాథ్ రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. బుధవారం ఆయన తంబళ్లపల్లె ప్రభుత్వ ఆసుపత్రి సందర్శించి ఆసుపత్రిలో సిబ్బంది హాజరు, వార్డులు, ఎక్స్రే యూనిట్, ఆపరేషన్ థియేటర్, ఓపి యూనిట్ పరిశీలించారు. నిరుపేద రోగులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. తదుపరి గురుకులంలో విద్యార్థుల సౌకర్యాలపై ఆవేదన వ్యక్తం చేస్తూ టీచర్ల కొరత, సౌకర్యాల మెరుగుపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. అనంతరం జరిగిన అధికారుల సమీక్షలో మాట్లాడుతూ మండలంలోని సమస్యల పరిష్కారంతోపాటు ప్రభుత్వ అభివృద్ధి పథకాల ప్రజలకు పంపిణీ, పి ఫోర్ కార్యక్రమం, మొక్కల పెంపకం, 20 47 విజన్ స్వర్ణాంధ్ర సాధన పై అవగాహన కల్పించారు. ఆయన వెంట ఎంపీడీవో థామస్ రాజా, ఎంఈఓ త్యాగరాజు, ఏపీవో అంజనప్ప, డాక్టర్లు విక్రాంత్ రెడ్డి, అమర సింహరాజు, హెడ్ నర్స్



గ్లోరీ తదితరులు పాల్గొన్నారు.

# కనీస వేతనం ఇవ్వాలని పారిశుధ్య, అంగన్వాడీ సిబ్బంది, ఆశాలు ర్యాలీ

**నందలూరు మేజర్ న్యూస్:** నందలూరు మండలం లోని పంచాయతీ సిబ్బంది మరియు అంగన్వాడీ కార్యకర్తలు బుధవారం తమకు కనీస వేతనం రూపాయలు 26,000/- ఇవ్వాలని, గత కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్నాం అని అన్నారు. సిఐటి యు ఆధ్వర్యంలో నందలూరు పంచాయతీ కార్యాలయం నుండి బస్టాండ్ కూడలి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము చేస్తున్న పనికి ఇచ్చే జీతంకు పొంతన లేదని, రోజుకు సుమారు 10 గంటల పైగా పని చేస్తున్న మాకు కనీస వేతనం అందడం లేదని పారిశుధ్య కార్మికులు అన్నారు. ప్రభుత్వం తమను గుర్తించి వేతన విషయాలు పరిగణలోనికి తీసుకోవాలనీ వారు డిమాండు చేశారు.ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణకు ప్రభుత్వం చేయూత అందించాలి అని , సమాన పనికి సమాన వేతనం అందించాలన్న ఉద్దేశంతో మరియు లేబర్ కోడ్ ను రద్దు చేయాలని అంశాలతో బంద్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలం లోని అన్ని పంచాయతీ పారిశుధ్య కార్మికులు, అంగన్వాడీ కార్యకర్తలు , ఎ ఎన్ ఎం లు పాల్గొన్నారు.



# జగన్ బంగారుపాలెం పర్యటనలో ఇన్ని ఆంక్షలు ఎందుకు?

- రైతుల గోడును అణచివేయాలనే ప్రయత్నమేనా ప్రభుత్వ వైఖరి
- – రైతులపై స్వయంగా ఎస్పీ స్థాయి అధికారులు లాఠీ చార్జి చేయడం దుర్మార్గం
- రైతుల కోసం జగన్ పోరాడుతుంటే అణచివేత చర్యలు తీసుకోవడం బాధాకరం
- వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి




**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** కష్టాలలో ఉన్న రైతులను పరామర్శించడానికి వైఎస్ఆర్ సిపి అధినేత,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ బంగారుపాలెం కు వెళ్ళితే ఏకంగా రైతులపై ఎస్ పి స్థాయి జిల్లా అధికారులు లాఠీ చార్జి చేయడం దుర్మార్గని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. మామిడి రైతుల కష్టాలను తెలుసు కునేందుకు బుధ వారం నాడు చిత్తూరు జిల్లా బంగారుపాలెం పర్యటనకు వస్తున్నామని చెప్పడంతో రెండు మూడు రోజులుగా ప్రభుత్వంలో చలనం వచ్చిందన్నారు.ప్రతి పక్ష నాయకుడిగా ప్రజల సమస్యలను, రైతుల పడుతున్న కష్టాలను తెలుసుకుని ప్రభుత్వానికి కళ్లు తెరిపం చడానికి జగన్ బంగారుపాలెం పర్యటన చేపడితే ప్రభుత్వం ఇన్ని ఆంక్షలు పెట్టడం ఏంటని ఆయన ప్రశ్నించారు.ఐదు వందల మంది రైతులు మాత్రమే రావాలని చెప్పడం విడ్డూరమ న్నారు. అభిమానం ఉన్న రైతులు, కష్టాలు చెప్పుకోవడానికి తరలి వస్తుంటే అడ్డుకుని , కెమెరాలతో ఫోటోలు తీసుకుం టున్నాం, రౌడీ షీట్లు తెరుస్తాం, కేసులు పెడదామని పోలీసులు బెదిరించడం, స్వయంగా ఎస్పి స్థాయి అధికారులే రైతులపైన లాఠీ చార్జి చేసి రక్త గాయాలు అయ్యేటట్లు కొట్టడం ఎంతవరకు సమంజస మన్నారు.పూర్తిగా భారతదేశ రాజ్యాంగాన్ని విస్మరించి, కక్ష్యపూరితంగా వ్యవహరిస్తూ, సొంత రాజ్యాంగం సృష్టించుకుని రాచరిక, నియంత ,సైనిక పాలన మాదిరిగా అరాచక పాలన సాగిస్తుండడం సరైన విధానం కాదన్నారు. వేలాదిమంది పోలీసులను మొహరింపచేసి,చెక్ పోస్టులు పెట్టి, రైతులను రానీయకుండా ఆపడంతో పాటు స్వయంగా ఎస్పి లాఠీ చార్జి చేయడం చాలా అన్యా యంగా కన్పిస్తోందన్నారు. రాజ్యాంగ విలువలను తాకట్టు పెట్టి, ప్రజాస్వామ్య స్ఫూర్తిని దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తుం డడం దురదృష్టకరమన్నారు. రాజ్యాంగంపైన ప్రమాణం చేసినప్పుడు మీరు ఏమని చేశారో ఒక సారి ఆలోచించు కోవాలని ఆయన కోరారు.అధికారులనుబెదిరించుకుని, వాళ్ళ ను గుప్పెట్లో పెట్టుకోవడం ప్రజా స్వామ్య విలువలను కాలరాస్తున్నార న్నారు.రాజకీయ వేదికల కోసం కాకుండా రైతుల కోసం పోరాడుతుంటే కూడా ఈ రకంగా వ్యవ హరించడం బాధాకరమ న్నారు. వైఎస్ఆర్ జయంతి సందర్భంగా లక్కిరెడ్డిపల్లె మండలంలో ఎస్‌సిలు కేక్ కట్ చేస్తే ,వాళ్ళను పోలీసు స్టేషన్ కు పిలిపించి భయభ్రాంతులకు గురిచేయడం మంచి పద్ధతి కాదన్నారు.ప్రతి విషయంలో అడ్డ గోలుగా వ్యవహరించడం, గ్రామీణ ఉపాధి హామీ పథకం తదితర అన్ని పథకాల లోనూ, వ్యవస్థలలోనూ పూర్తిగా దిగజార్చడం దుర దృష్టకరమన్నారు. బంగారుపాలెం రైతులపైన ప్రభుత్వ వ్యవహరించిన తీరును చూస్తుంటే గతంలో హైదరాబాద్ బషీర్ బాగ్ లో రైతుల పైన కాల్పులు జరిపి, గుర్రాలతో తొక్కించిన సంఘటన గుర్తుకు తెస్తోంద న్నారు. ఇప్పుడు మళ్లీ అదే రీతిలో ప్రభుత్వం వ్యవహరి స్తోందని, రైతుల మధ్య చిచ్చులు పెడుతూ, రైతులసమస్యలను పరిష్కరింకుండా, కష్టాలు పడుతున్న రైతుల గోడు వినకుండా, వాళ్ళ గొంతుకగా వినిపించే అవకాశం కలుగచేయ కుండాప్రజాస్వామ్యవిరుద్ధంగా వ్యవహరిం చడందుర్మార్గమని శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. రైతులకు ఒక యేడాది రైతు భరోసాను కూటమిప్రభుత్వంఎగరగొట్టింద న్నారు. టమోటా,వరి, వేరుశనగ, ఖర్బూజా, దోస, అంతరపంటలకు,నేరేడుతదితర ఏ పంట లకుఈ ఏడాది గిట్టుబాటుధరలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారన్నారు. రైతులగురించివారిసంక్షేమంగురించి ప్రభు త్వంపట్టించుకోవాలని శ్రీకాంత్ రెడ్డి కోరారు.

# పొలం పిలుస్తోంది కార్యక్రమం ద్వారా మరిన్ని రైతులకు లాభాలు

జిల్లా వ్యవసాయ అధికారి శివ నారాయణ




**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలో నిర్వహిస్తున్న పొలం పిలుస్తుంది కార్యక్రమం ఎంతో రైతులకు ఉపయోగపడుతుందని జిల్లా వ్యవసాయ అధికారి శివ నారాయణ అన్నారు. బుధవారం రైల్వేకోడూరు వ్యవసాయ కార్యాలయాన్ని ఆయన పరిశీలించి అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం వ్యవసాయ రైతుల కోసం పొలం పిలుస్తుంది అనే కార్యక్రమం రైతులకు ఉపయోగపడుతుందని ప్రతి ఒక రైతు ఈ కార్యక్రమంలో శ్రద్ధగా పాల్గొంటే పంటలకు వచ్చే చీడ పేడల నుండి రక్షించుకోవచ్చని ఆయన తెలియజేశారు. ప్రతి రైతు భూసార పరీక్షలు చేసుకుని తద్వారా నూతన ఆధుని కరణ తో కూడిన పంటలను పండించుకుని అధిక దిగుబడులను పొందవచ్చునని ఆయన రైతులకు సూచించారు. ప్రతిష్టాత్మకంగా రైతుల కొరకే పొలం పిలుస్తుంది కార్యక్ర మాన్ని ఏర్పాటు చేసింది అందులో ప్రతి వ్యవసాయరైతుకు మరింత లాబదాయకంగా ఈకార్యక్రమంఉపయోగపడుతుందని ఆయ న రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో రైల్వే కోడూరు వ్యవసాయ సహాయ సంచాలకులు మణి, వ్యవసాయ అధికారి సందీప్ శ్రీరాములు రైతులు పాల్గొన్నారు.

# ఆకేపాడులో పశుగ్రాస వారోత్సవాలు



**రాజంపేట రూరల్, మేజర్ న్యూస్ :** రాజంపేట మండలం ఆకేపాడు రైతు సేవా కేంద్రంలోబుధవారంపశుగ్రాస వారోత్స వాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపసంచా లకులు పశుసంవర్ధక శాఖ రాజంపేట డాక్టర్ వై విజయ భాస్కర్ రావు మాట్లాడుతూ వివిధ రకాల గడ్డి జాతులు సాగు వాటి యొక్క ప్రాముఖ్యతను ఆయన వివరించారు. అలాగే హెచ్.చార్లపల్లి పశు వైద్యాధికారిని డాక్టర్ కే భాగ్యవతి వివిధ రకాల పశుగ్రాసాలు రెడ్ నేపియర్, సూపర్ నేపియర్ , ఏపీబిఎన్, మునగ , అవిశ ప్రదర్శించిపశుగ్రాసాలువాటియొక్క ప్రాము ఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ సహాయకులు ప్రియాంక , గంగరాజు, పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు

# నూతన డిప్యూటీ ఎంపీడీవోగా ఆర్. ప్రతాప్ రెడ్డి

**కలకడ,మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా, పీలేరు నియోజక వర్గం, కలకడ మండలం డిప్యూటీ ఎంపీడీవోగా శ్రీ" ప్రతాప్ రెడ్డి బుధవా రం తమ పదవి బాధ్యతలను చేపట్టడం జరిగినది. కలకడ మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు సీనియర్ సహాయకులుగా విధులు నిర్వహిస్తున్న ఆర్ ప్రతాప్ రెడ్డి పదోన్నతుపై కలకడ మండల డిప్యూటీ ఎంపీడీవోగా పదవి బాధ్యతలను చేపట్టడం జరిగినది.

# లయన్స్ క్లబ్ డయాలసిస్ సెంటరును సందర్శించిన ప్రముఖులు

– రోగులకు అందుతున్న సేవలు,వసతులపై అరా

**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** చిత్తూరు జిల్లా లయన్స్ క్లబ్ ఆఫ్ నోబెల్ పుంగనూరు, లయన్స్ క్లబ్ ఆఫ్ మదనపల్లె సంయుక్తఆధ్వర్యంలో పుంగనూరు బిఎంఎస్ క్లబ్ నందు మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ ఉచిత కంటి వైద్య శిబిరానికి ముఖ్య అతిథులుగా మదనపల్లి లయన్స్ కంటి ఆసుపత్రి వైస్ చైర్మన్ గౌతమ్ రెడ్డి,మదనపల్లి లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి, డిస్ట్రిక్ట్‌హెల్త్‌క్యాంప్ చైర్మన్ వరదా రెడ్డి,డైరెక్టర్ త్రిమూర్తి రెడ్డి,లయన్స్ క్లబ్ అధ్యక్షులు కె.బాలసుబ్రహ్మణ్యం,సెక్రటరీ రఘుపతి, ట్రెజరర్ కేశవరెడ్డి,లయన్స్ డైరెక్టర్స్ త్రిమూర్తి రెడ్డి,మహేందర్ రెడ్డి,మెంబర్ షిప్ చైర్మన్ అమరావతిసురేష్,మీడియా ఛైర్ పర్సన్‌సతీష్ కుమార్‌రాజు,లయన్స్ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం ఉచిత కంటి వైద్యశిబిరాన్ని ముఖ్య అతిథులు, పుంగనూరు లయన్స్ క్లబ్ డయాలసిస్‌సెంటర్‌నుసందర్శించి రోగులను పరామర్శించడం జరిగింది.అదేవిధంగా డయాలసిస్ సెంటరులో రోగులకు అందుతున్న వసతులు, రోగులకు చికిత్సల గురించి అడిగి తెలుసుకు న్నారు.లయన్స్ క్లబ్ ద్వారా పేదలకు మెరుగైన పలు రకాల వైద్యసేవలను అందిస్తున్నామని పేర్కొన్నారు.



# సూపర్ సిక్స్ పథకాలతో ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు

- ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా
- మంగళహారతులతో స్వాగతం పలికిన ఒకటో వార్డు టిడిపి నాయకులు,ప్రజలు





**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** సూపర్ సిక్స్ పథకాలతో ప్రతి ఇంటికి సంక్షేమ,అభివృద్ధి ఫలాలు అందుతున్నాయని ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వ ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ఆరో రోజు మదనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డులో ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జహా ముఖ్యఅతిథిగా హాజరుకాగా స్థానిక ప్రజలు,తెలుగుదేశంశ్రేణులుఎమ్మెల్యేకుఅడుగడుగునా మంగళహారతు లతో అఖండ స్వాగతం పలికారు.తమ వార్డుల్లో ఏడాది కాలంలో సిమెంట్ రోడ్లు,డ్రైనేజీలు నిర్మించి,తాగునీటి సౌకర్యం కల్పించిన పేదల నాయకుడు తమ వార్డుకు వచ్చాడంటూ ఆనందంగా గడపగడపకు ఎమ్మెల్యేతో కలిసి తిరుగుతూ తెలుగుదేశం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పాటు ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా పెద్దలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో ఇంటింటా తెలుగుదేశం కార్యక్రమంతో ప్రజల కష్టాలను తెలుసుకు నేందుకు వార్డుల్లో పర్యటిస్తున్నామని తెలిపారు.తల్లికి వందనం,ఉచిత గ్యాస్ సిలిండర్లు,పథకాలతో పేదలను ఆదుకున్న ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడుప్రజలగుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతార న్నారు.ఒకటో వార్డులో నెలకొన్న సమస్యలను పరిష్కరిం చేందుకు అధికారులతో సమీక్ష నిర్వహించి సిసి రోడ్లు,తాగునీటి సౌకర్యాలు కల్పించేందుకుచర్యలుచేపడతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఒకటవవార్డు ఇంచార్జ్ కంచర్ల మల్లికార్జున నాయుడు,అధ్యక్షుడు డ్యాన్స్ రెడ్డెప్ప,చేనేత విభాగం రాష్ట్ర నాయకులు బొమ్మిశెట్టి పురుషోత్తం,టిడిపిపట్టణ ఉపాధ్యక్షుడు యర్రబల్లి వెంకటరమణారెడ్డి, గంగారపు రామ్మూర్తి నాయుడు, మార్పూరి నాగార్జున బాబు,బెల్లె రెడ్డి ప్రసాద్,నవీన్ చౌదరి,రామిశెట్టి రెడ్డి కేశవ,గుత్తా సుధాకర్ నాయుడు పెద్దసంఖ్యలో తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# వేరుశనగ సాగులో విత్తన శుద్ధి చేపట్టాలి



**సంబేపల్లి మేజర్ న్యూస్:** ఖరీఫ్ సీజన్లో వేరుశనగ పంట సాగులో రైతులు విత్తన శుద్ధి చేపట్టాలని మండల వ్యవసాయ శాఖ అధికారి కిషోర్ నాయక్ తెలిపారు. బుధవారం గున్ని కుంట్ల,గురిగింజ కుంట గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో పాల్గొన్నారు .ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ వేరుశనగ విత్తన సాగులో విత్తన శుద్ధి చేపడితే వేరు సంబంధిత వ్యాధులు రాకుండా మొలకెత్తుతాయని తెలియజేశారు .విత్తన శుద్ధి కోసం ఒక కేజీకి ఒక గ్రాము కార్బండిజం కలిపి విత్తన శుద్ధి చేసుకోవాలన్నారు. అనంతరం అన్నదాత సుఖీభవ సంబంధించిన జాబితాలో రైతుల వివరాలను తెలియజేశారు. అర్హులైన రైతులు జాబితాలో పేర్లు లేకుంటే వెంటనే నమోదు చేసుకోవాలనిసూచించారు.రైతులు సంబంధిత పత్రాలను అందించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి వెంకటరమణ గ్రామ వ్యవసాయ అధికారి శ్రీకర్, గ్రామ అర్టికల్చర్ అధికారి మన్మయి , రైతులు పాల్గొన్నారు.

# రైతు వ్యవసాయ కార్మిక సంఘాల సమ్మె విజయవంతం



**సంబేపల్లి మేజర్న్యూస్ :** దేశవ్యాప్తంగా జరుగుతున్న రైతు వ్యవసాయ కార్మిక సంఘాల సమ్మెను బుధవారం జయప్రదం చేసినట్లు ఏపీ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులుఎస్ రామచంద్ర సిఐటియు మండల నాయకులు అనసూయమ్మ పద్మజ,తెలిపారు. దేశవ్యాప్త సమ్మెలో భాగంగా సంబేపల్లి మండలంలో తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. వారి న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని తెలియజేశారు. ఈ సందర్భంగా నినాదాలు చేపట్టారు.కార్మికులపట్లప్రభుత్వం మొండి వైఖరి వీడి తమ న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించే అంతవరకు పోరాడతామన్నారు .ఈకార్యక్రమంలోఅంగన్వాడిసెక్టార్ నాయకులు, జయ కళ,లక్ష్మీదేవి, సబీనా, వీఆర్ఏలురెడ్డమ్మ,వలిహైదర్వలీ,రైతులు విశ్వనాథరెడ్డి,కృష్ణారెడ్డి,ఆంజనేయులు, వెంకటరమణ,వీరికిమద్దతుగా పోస్టల్, స్టేట్ బ్యాంక్ గ్రామీణ బ్యాంక్ ఎల్ఐసి, ఆశ వర్కలు గ్రామపంచాయతీ వర్కర్స్ యానిమేటర్స్ తదితరులు మద్దతు తెలియజేశారు .

# జిల్లాస్థాయి చిత్రలేఖనం విజేత మల్లీశ్వరి

**రాజంపేట, మేజర్న్యూస్:** మండలం కొత్త బోయినపల్లి ఎస్ జె ఎస్ ఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని అన్నమయ్య జిల్లా స్థాయిలో చిత్రలేఖంలో ప్రథమ స్థానంలో విజయం సాధించడం పై ప్రధానోపాధ్యాయులు భారతి హర్షం వ్యక్తం చేశారు. పదవ తరగతి చదువుతున్న పి. మల్లీశ్వరి రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు అమ్మకి వందనం విభాగంలో బోయినపల్లి లో జరిగిన క్లస్టర్ స్థాయి చిత్ర లేఖనం పోటీల్లో ప్రథమ స్థానం సాధించింది. బుధవారం రాయచోటిలో జరిగిన జిల్లా స్థాయి చిత్ర లేఖన పోటీల్లో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించగా, జిల్లా విద్యాశాఖ అధికారి కె.సుబ్రహ్మణ్యం ప్రశంస పత్రాన్ని మల్లీశ్వరికి అందజేశారు. ఈ సందర్భంగా మల్లీశ్వరిని చిత్రలేఖనం ఉపాధ్యాయులు దార్ల శ్రీనివాసులు ఆచారితో పాటు ఉపాధ్యాయు లు ఓబులేసు, పి.జనార్దన్, బి.శేషగిరి, ఎస్.వి. రామరాజు,ఏ.శివ ప్రసాద్ గౌడ్,యస్. ప్రభాకర్రావు,యం.చెన్నకేశవులు, పి. విజయ బాస్కర్,శ్రీరాములు,అనిల్ కుమార్, రాజయ్య, అమరావతి, ప్రణవి, సువర్ణ సుందరి,ప్రశాంత్ లు అభినందించారు.




# తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే కొండంత బలం

### టిడిపి మండల పరిశీలకుడు రమేష్ బాబు



**సిద్ధవటం మేజర్న్యూస్ :** తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే కొండంత బలమని పార్టీ ఐక్యత కోసం అందరిని ఏకతాటిపై తీసుకొస్తానని మండల టిడిపి పరిశీలకుడు పులేల రమేష్ బాబు తెలిపారు సిద్ధవటం మండలంలోని పెద్దపల్లి గ్రామపంచాయతీ భాకరాపేట గ్రామంలో ప్రసన్నఆంజనేయస్వామిగుడిసమీపానబుధవారం ఉదయం సంస్థాగత ఎన్నికల్లో భాగంగా గ్రామ, మండల స్థాయి, కమిటీల నియమాల కొరకై పార్టీ కార్యకర్తలతో నిర్వహించిన కార్యక్రమంలో మండల టిడిపి పరిశీలకుడు, పులేల రమేష్ బాబు మాట్లాడుతూ టిడిపి పార్టీకి కార్యకర్తలే కొండంత బలమని వర్గ విభేదాలు లేకుండా అందరిని ఒకే తాటిపై తీసుకొచ్చేదానికి ప్రయత్నిస్తున్నామని పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్త సేవలు పార్టీకి అవసరమని ఆయన తెలిపారు సిద్ధవటం మండలం టిడిపి పార్టీకి కంచుకోట అని ప్రతి ఒక్కరూ విభేదాలుపక్కనపెట్టిపార్టీ కోసం కృషి చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి క్లస్టర్ ఇంచార్జ్ దశరథ రామానాయుడు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు

# డీఎస్పీ మహేంద్రని మర్యాదపూర్వకంగా కలిసిన ఆవుల మల్లికార్జున

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** మదనపల్లి డీఎస్పీ మహేంద్రని వైఎస్ఆర్సిపి ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఏపీవైజీపీ ఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఆవుల మల్లికార్జున బుధవారం ఆయన ఛాంబర్ నందు పుష్పగుచ్ఛం అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆవుల మల్లికార్జున మాట్లాడుతూ డీఎస్పీగా మహేంద్ర సమర్థవంతంగా పనిచేస్తున్నారని కితాబునిచ్చారు. డివిజన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు.యువ అధికారులు మదనపల్లిలో విధులు నిర్వహిస్తుండడం శుభపరిణా మమన్నారు.అనంతరం డీఎస్పీ మాట్లాడుతూ అన్నిపార్టీల నాయకులు ,ప్రజా సంఘాల సహ కారంతో శాంతి భద్రతల పరిరక్షణ,నేరాల నియంత్రణకు కృషి చేస్తున్నామన్నారు. మదనపల్లెలో ప్రశాంత వాతావరణానికి అందరూ సహకరించాలన్నారు.అదేవిధంగా రాష్ట్రస్థాయి పదవులు అలంకరించిన ఆవుల మల్లికార్జునకు శుభాకాంక్షలు తెలిపారు.



# నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలి

### - పంచాయతీ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలి





**బి.కొత్తకోట,మేజర్న్యూస్ :** కార్మిక సంఘాలు బుధవారం దేశవ్యాప్తంగా చేపట్టిన సమ్మెలో భాగంగా బి.కొత్తకోట నగర పంచాయతీ కార్మికులు సమ్మెలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏపీ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.సురేంద్రబాబు మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక చట్టాలపై ఇస్తున్నటువంటి లేబర్ కోడ్స్ రద్దు చేయాలని,సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని,పంచాయతీ కార్మికులను రెగ్యులర్ చేయాలని హైకోర్టు తీర్పు అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు.అదేవిధంగా కార్మికుల న్యాయపరమైన సమస్యలను పరిష్కరించాలని, వ్యతిరేక విధానాలను అవలంబిస్తే మూలం చెల్లించుకోక తప్పదని ఆయన హెచ్చరించారు.సమ్మె అనంతరం బి.కొత్తకోట తహసిల్దారుకి మెమొరాండం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ తంబళ్ళపల్లి నియోజకవర్గ కార్యదర్శి ఎస్ మనోహర్ రెడ్డి,ఏఐటీయూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శిఎస్సలీం భాష,సిఐటియుఅంగనవాడి ప్రాజెక్ట్ అధ్యక్షులు కుమారి ఏఐటీయూసీ తంబళ్ళపల్లి నియోజకవర్గ అధ్యక్షుడుబి. వేణుగోపాల్ రెడ్డి,ఏఐటియుసి మండల కార్యదర్శ జి.రఘునాథ్,పట్టణ కార్యదర్శి అష్రఫ్అలీ,ఏఐటియుసిమండలఅధ్యక్షుడు తంబయ్యశెట్టి, కే.బాలకృష్ణ, ఎస్ గఫూర్, శ్రీనివాసులు, శివ, ఆవుల వెంకటరమణ, భూమా శివకుమార్,ఎస్మొహమ్మద్మాలిక్,ఎండిషఫీ,ఖాదర్ బాషా,రెడ్డప్ప, ఇబ్రహీం,బాబాజాన్,సాదిక్,అనసూయమ్మ, ఈశ్వరమ్మ,, మంగళ, అమరావతి, విమలమ్మ విభజన రమేష్, మోదిన్, సలీం పాల్గొన్నారు..

# అనుచిత వ్యాఖ్యలు చేసిన వైసీపీ మాజీ ఎమ్మెల్యే చర్యలు తీసుకోవాలి

### - జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు డిమాండ్



**మదనపల్లె టౌన్,మేజర్న్యూస్ :** టిడిపి మహిళ ఎమ్మెల్యే పట్ల అను చిత వ్యాఖ్యలు చేసిన కోవూరు మాజీ వైసీపీ ఎమ్మెల్యేపై కఠిన చర్యలు తీసుకోవాలని మదనపల్లి జనసేన పార్టీ నాయకులు శ్రీరామ రామాంజనేయులు డిమాండ్ చేశారు.పట్టణంలోని స్థానికజనసేన పార్టీ కార్యాలయం బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సభ్యసమాజం తలదించుకునేలా ఒక మహిళా ఎమ్మెల్యే పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన కొవూరు మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారుల్ని కోరారు.తాము గతం ఎంతో ఘనత అని చెప్పుకుంటున్నమాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డి ఒక మహిళా ఎమ్మెల్యే పట్ల అసభ్యకరమైన పదజాలంతో దూషించడాన్ని తాము తీవ్రంగా ఖండిసు న్నామన్నారు.తమ అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాలతో ఎమ్మెల్యేప్రశాంతి రెడ్డికి మద్దతు ప్రకటిస్తున్నామన్నారు.వైఎస్ఆర్సిపి నేతలు దౌర్జన్యకాండను కొనసాగిస్తున్నార న్నారు. ఎన్నికల్లో ఓడిపోయినవారికి బుద్ధి రాలేదన్నారు. వైసిపి నాయకులు వ్యవహార శైలిపై యా వత్తు మహిళలోకందుమ్మెత్తిపోస్తోందని విమర్శించారు.వైసిపినాయకులుతీరు మార్చుకోవాలని ,దిగజారుడురాజకీయాలు చేయొద్దని హితవు పలికారు.ఈ కార్యక్ర మంలో వీర మహిళలు సాయి లీలావతి, స్వర్ణలత, భారతి ,విజయ లక్ష్మి,హాసిని,జనసేన క్రియాశీలక కార్యకర్తలు జగదీష్,లీలాకర్,గురు ప్రసాద్, కుమార్, చలపతి,అశోక్,సాయి,నవాజ్, రాజేష్,లోకేష్, లోహిత్,హర్ష తదితరులు పాల్గొన్నారు.

# మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశాల నిర్వహణపై మండల స్థాయి అధికారుల సమన్వయ సమావేశం



**కేవిపల్లి మేజర్‌న్యూస్ :** గురు వారం రోజున జరగబోయే మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశాల నిర్వహణ పై మండల స్థాయి అధికారుల సమన్వయ సమావేశం బుధవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.సుధాకర్ ఏ అధ్యక్షతన జరిగింది. ఈ సమన్వయ సమావేశంలో కె వి పల్లి మండల తహశీల్దార్ నరేంద్ర కుమార్, పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ చిన్న రెడ్డప్ప,మండల విద్యా శాఖాధికారులు పి రెడ్డి భాషా , డి సుబ్రమణ్యం రెడ్డిలుపాల్గొన్నారు.ఈసమావేశంలోఎంపిడిఓ జి.సుధాకర్ మాట్లాడుతూ గురువారం రోజున జరగబోయే మెగా పిటిఎం సమావేశాలు ఎటువంటి పొరపాట్లు లేకుండా పకడ్బందీగా జరపాలని తెలిపారు.ఇప్పటికే పాఠశాల ల వారీ విద్యార్థులు తమ యొక్క తల్లి పేరుతో ఒక మొక్క నాటే కార్యక్రమం కోసం అవసరమైన మొక్కల పంపిణీ పాఠశాలలకుచేశామనితెలిపారు.అలాగే ప్రతి పాఠశాలలో జరిగే మెగా పిటిఎం సమావేశాల పరిశీలనకు సచివాలయ,రెవెన్యూ సిబ్బందిని ఒక్కొక్కరిని ఒక్కో పాఠశాలకు నియమించినట్లు తెలిపారు.మండల తహసీల్దార్ ఆధ్వర్యంలో సమావేశాలు సజావుగా జరిగేలా,ప్రశాంత వాతావరణంలోజరిగేలా,మధ్యాహ్నభోజనం కోసం అవసరమైన అదనపు బియ్యం సరఫరా చూడాలని తెలిపారు.పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ సమా వేశాలలో సైబర్ క్రైమ్ డ్రగ్స్ రహిత సమాజం గురించి విద్యా ర్థులకు, తల్లిదండ్రులకు తెలియజేయడం వంటివి చూడాలని తెలిపారు.మండల విద్యాశాఖ అధికారులు మొత్తం 76 పాఠశాలల్లో మెగా పిటిఎంసమావేశాలు షెడ్యూల్ ప్రకారం విజయవంతంగా జరిపేలాప్రధానోపాధ్యాయులకుమరోసారి ఆదేశాలివ్వాలని, ఎక్కడా ఎటువంటి పొరపాట్లు జరగకుండా చూసుకోవా లని తెలిపారు.ఈ సందర్భంగా గురువారం రోజునజరగబోయే మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశాలకు మండలంలోని అందరు ప్రజాప్రతినిధులు,తల్లి దండ్రులు, పూర్వ విద్యార్థులు, దాతలు,అధికా రులు పెద్ద ఎత్తున హాజరై సమావేశాలను విజయవంతం చేయాలని మండల స్థాయి అధికారులు పత్రికా ముఖంగా కోరారు.

# నిస్వార్థ రాజకీయ నాయకుడు నాగూర్ వలికి విశిష్ట గౌరవం





– ఏపీపీటిడి మదనపల్లి 1,2టు డిపోల గౌరవాధ్యక్షుడిగా నియామకం – శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే జహా,టిడిపి నాయకులు

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** రాజకీయాల్లో నిస్వార్థమైన సేవలు అందిస్తున్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నాగూర్ వలి (షో ఆఫ్ శీనా)కి అరుదైన గౌరవం లభించింది.ఏపీపీటిడి మదనపల్లి -1,2టు డిపోల ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షుడిగా రాష్ట్ర అధినాయకత్వం నియమించింది. ఈ సందర్భంగా బుధవారం నాగూర్ వలి మాట్లాడుతూ ఏపీపీటిడిలో తనకు సముచిత స్థానం కల్పించడం ఆనందంగా ఉందన్నారు.మనం చేసే పనిలో నిజాయితీ,నిబద్ధత ఉన్నప్పుడు పదవులు వాటి అంతట అవే లభిస్తాయ న్నారు.ముఖ్యంగా రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి,తన రాజకీయ గురువు ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా ఆశీస్సులతో ఈ బాధ్యతలు స్వీకరించబోతున్నట్లు తెలిపారు.ప్రధానంగా ఆర్టీసీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అలుపెరుగని కృషి చేస్తానన్నారు.తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగానిర్వర్తించి అటు ఆర్టీసీకి,ఇటు తెలుగు దేశం పార్టీకి మంచిపేరు తీసుకొస్తా నని స్పష్టం చేశారు. తనను ఏపీపీటిడి మదనపల్లి 1,2టు డిపోల ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షుడిగా ఎంపిక చేసిన యూనియన రాష్ట్రఅధ్యక్షుడుపలిశెట్టి దామోదర్ రావు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.వి.నరసయ్య, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ యన్ వి కుమార్ మదనపల్లె 1,2 డిపో నాయకులకు పేరుపేరునాకృతజ్ఞతలుతెలియజేస్తున్నాన న్నారు. అనంతరం పలువురు యూని యన్ నాయకులు మాట్లాడుతూ ఏపీపీటిడి మదనపల్లి 1,2టు డిపోల గౌర వాధ్యక్షుడిగా నాగూర్ వలి సరైన వ్యక్తి అని కితాబునిచ్చారు.ఆయన సారథ్యంలో యూనియన్ మరింత బలపడుతుందని ధీమా వ్యక్తం చేశారు.ఈనెల 11వ తేదీ అనగా శుక్రవారం ఎంప్లాయిస్ యూనియన్ 74 ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నామని,ఆ సమావేశానికి యూనియన్ రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులతోపాటు గౌరవాధ్యక్షులు నాగూర్ వలి హాజరై బాధ్యతలు స్వీకరిస్తారని తెలిపారు.కావున ఏపీపీటీడీ నాయకులు అధిక సంఖ్యలో హాజరై ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.

# నాలుగు లేబర్ చట్టాలను రద్దు అయ్యేంతవరకు పోరాటం ఆగదు

ఏఐటీయూసీ,సిఐటియు హెచ్చరిక




**రాజంపేట, మేజర్‌న్యూస్:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా సమ్మెలో భాగంగా. రాజంపేటలో బుధవారం కార్మిక సంఘాలన్నీ అంగన్వాడి. భవన నిర్మాణం కార్మిక సంఘం. మున్సిపల్ కార్మికులు. ఆటో ఆశా ఆర్టీసీ హాస్టల్ వర్కర్స్ వీఆర్ఏ ఎలక్ట్రికల్‌యూనియన్‌హాస్టల్‌వర్కర్స్ హమాలి యూనియన్ కూడాతమవీధులను బహిష్కరించి సమ్మెలో పాల్గొన్నారు ఈ సమ్మెకు సిపిఐ సంపూర్ణ మద్దతు పలికింది. సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిపి మహేష్ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు చిట్వేలు రవికుమార్ ఏఐ టీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు గాలి చంద్రఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి సికిందర్ మున్సిపల్ వర్కర్స్ జిల్లాకార్యదర్శిపివిరమణఅంగన్వాడి జిల్లా ఉపాధ్యక్షురాలు ఎం ఈశ్వరమ్మ వారు మాట్లాడుతూ బిజెపి మూడోసారి అధికారం చేపట్టిన తర్వాత కార్మిక చట్టాలన్నింటినీ రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొస్తున్నారని, లేబర్ కోడ్‌లు అమలు చేస్తే కనీసం కార్మికులు తమ సమస్యలపై నిరసన కూడా తెలియజేసే అవకాశం కోల్పోతారని ఆందోళన వ్యక్తం చేశారు.బ్రిటీష్ కాలం నాటి కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మికుల పని గంటలను సైతం పెంచుతోందనిఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మిక సంఘాల హక్కులనుకాలరాస్తోందనివిమర్శించారు. 73 షెడ్యూల్లోని కార్మికులు మునిసిపల్ అంగన్వాడి ఆశా తదితరరంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు అమలు కాక, ఉద్యోగ భద్రత లేక చిరు ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వీరి సమస్యలపై నిరసన తెలుపుకొనే అవకాశం కోల్పోతారని, ఇది ఒక రకంగా దేశంలో నిర్బంధ నిరంకుశ విధానాలను అవలంభించడ మేనని ఆందోళనవ్యక్తంచేశారు.అసంఘటిత రంగంలో పనిచేస్తున్నఆటోహమాలివీధివిక్రయ కార్మికులకు సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీసిఐటియునాయకులువెంకటయ్య నరసింహులుపరమేగారిసుబ్రహ్మణ్యంరమణదస్తగిరిఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ పీసీ శేఖర్ చలపతి శివ ఓబయ్య ప్రసాదులక్ష్మీదేవివిజయమ్మఅమరావతిశంకర్ పెంచలయ్య లక్ష్మీకర్ రెడ్డి సుబ్బరాయుడు ఈశ్వరయ్య పాల్గొన్నారు.

# లేబర్ కోడ్స్ రద్దు చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో ర్యాలీ




**పీలేరు మేజర్‌న్యూస్ :** సిఐటియు ,ఏఐటిసి ,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బుధవారం పీలేరు పంచాయతీ కార్మికులు పంచాయతీ కార్యాలయం నుండి క్రాస్ రోడ్ గాంధీ విగ్రహం వరకు ర్యాలీగా వెళ్లి క్రాస్ రోడ్ లో మాన హారం ఏర్పడి కార్మికులకు బీజేపీ ప్రభుత్వం కార్మికులు సాధించుకున్న చట్టాలు హక్కులను కాలరస్తున్నదని, జూలై 9న కేంద్ర కార్మి సంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్న దేశ వ్యాప్త సమ్మెలో కార్మిక, కర్షక శ్రేణులు పాల్గొని సమ్మె జయప్రదం చేయాలని గ్రామ పంచాయతీ కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డి వెంకట్రామయ్య మాట్లాడుతూకేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక , విధానాలను వ్యతిరేకిస్తూ సంఘటితంకార్మికులు ప్రాణాలు తెగించి కార్మిక చట్టాలు సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కాలరాస్తూ నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి బడా కంపెనీల యజమానులకు అనుకూలంగా చట్టాలను మారుస్తూ కార్మికుల శ్రమ దోపిడీని దోచుకుతినే విధంగా చట్టాలను మారుస్తున్నారని ఇది ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదని తెలిపారు. విద్యుత్ శాఖలో పెండింగ్ లో ఉన్న 4 డిఏలు విడుదల చేయాలి, ఈపీఎఫ్ నుండి జిపిఎఫ్ కు బదిలీ చేయాలి.2014 నుండి కోర్టు పెండింగ్‌లో ఉన్న జేఎల్ఎం గ్రేడ్ 2 జేఎల్ఎం కు ప్రమోషన్లు ఇవ్వాలి . రిటైర్డ్ అయిన ఈపీఎఫ్ ఎంప్లాయిస్ కి మెడికల్ సౌకర్యం కల్పించాలి. కేంద్రం పనిగంటలను 12 గంటలకు పెంచి, రాష్ట్ర ప్రభుత్వం 10 గంటలకు, పనిగంటలపెంచి,జీతాలుపెంచకుండా,దోపిడీ చేస్తుందన్నారు. కార్మికులకు పోరాడే హక్కు లేకుండా చేసి ఉద్యమా లను లేకుండా చేయాలని కుట్రలను కార్మిక వర్గం ఐక్యంగా పోరాటాల ద్వారా బి.జె.పి విధానాలకు అనుకూలంగావ్యవహరిస్తున్నతెలుగుదేశం కూటమి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యోగులు ప్రభుత్వాలు నడుస్తున్నాయి. వెంటనే కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలు కలిసికట్టుగా తీసుకున్న జీవోలు వెనక్కి తీసుకోవాలని లేని పక్షంలో దేశవ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా కార్మికులందరూపెద్దఎత్తునఉద్యమాలుచేస్తామని డిమాండ్ చేశారు.అదే విధంగా రాష్ట్రంలో గ్రామపంచాయతీ కార్మికు లకు స్వచ్ఛభారత్ కార్మికులకు బకాయి వేతనాలు వెంటనే విడుదల చేయాలని జీవో నెంబర్ 132 ,57, 68 జీవోలు అమలు చేయాలని గౌరవ హైకోర్టు తీర్పును అమలు చేయాలని దీంట్లో భాగంగా పిఎఫ్ ఈఎస్ఐ బకాయిలు వెంటనే అమలు చేయాలని అన్నమయ్య జిల్లా కలెక్టర్ అన్నమయ్య జిల్లా పంచాయతీ అధికారి వారు స్పందించి గౌరవ హైకోర్టు ఇచ్చిన ఆదేశాల అమలు చేయాలనీ జిల్లాలో ఉన్న కార్మిక సమస్యలు పరిష్కారం చేయకపోతేజిల్లాల్లోగ్రామపంచాయతీకార్మికులు స్వచ్ఛ భారత్ కార్మికులు సమ్మెకు దిగుతామని వెంటనే జిల్లా పంచా యతీ అధికారి చొరవ తీసుకుని అన్నమయ్య జిల్లాలోని గ్రామపంచాయతీకార్మికులకుస్వచ్ఛభారత్ కార్మి కులకు బకాయి వేతనాలు విడుదల చేయాలని,దాం తో పాటు రాజకీయనాయకులువేధింపులుఆపాలని కార్మికులను అక్రమంగాతొలగిస్తున్నవారినివిధులకుతీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము.సిపిఎంనాయకులువెంక టయ్య, బి.విరమణ, సమ్మెయూని యన్. ప్రధాన కార్యదర్శి ఆర్ ఓబులయ్య బి.నాగార్జునపులిరెడ్డప్పరమేష్‌గోపి నజీర్‌రాజే శ్వరిచిట్టమ్మ బిసరో. రాధారాణిశ్యామల భాగ్య సుబ్బులక్ష్మిప్రతాప్‌రెడ్డి అమ్మాలి యూనియన్‌ప్రధాన కార్యదర్శిపురు షోత్తము కరీ ముల్లాముబారక్ శ్రీనివాసులు కార్మికులు పాల్గొన్నారు.

# పేద ప్రజల కోసమే అన్న క్యాంటీన్..



### తంబళ్లపల్లె టీడీపీ ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్రరెడ్డి

**ములకలచెరువు, మేజర్ న్యూస్ :** ములకలచెరువు టమోటా మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో బుధవారం తంబళ్లపల్లె టీడీపీ ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్రరెడ్డి ఎన్టీఆర్ అన్న క్యాంటీన్ నిర్మానానికి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం దాదాపు 62లక్షల రూపాయలు నిధులు మంజూరు చేసిన అన్నా క్యాంటీన్ నూతన భవనానికి నిర్మాణానికి భూమి పూజ చేశాడు. ఈ సందర్భంగా జయచంద్ర రెడ్డి మాట్లాడుతూ తంబళ్లపల్లి నియోజకవర్గ పేద ప్రజల కల నెరవేరుతోంది అని ములకలచెరువు టమాటో మార్కెట్ ఆసియాలోనే పెద్దదని, ఇక్కడకి ప్రతిరోజు వెయ్యి టన్నులు పైగా టొమాటో ఎగుమతి అవుతుందని,ఇక్కడ నాలుగు వందల నుంచి ఐదు వందల వరకు కూలీలు పని చేస్తుంటారని,రైతులు ప్రతిరోజు టొమాటాలు తీసుకుని మార్కెట్ కు వస్తుంటారని దీనిని దృష్టిలో పెట్టుకునే మార్కెట్ యార్డులోఅన్న క్యాంటీన్ నిర్మించుటకు ఏర్పాట్లుకు మన ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన హామీ ఇచ్చారని అన్నారు. అన్న క్యాంటీన్ నిర్మానానికి నిధులు మంజూరు చేసినందుకు కూటమి ప్రభుత్వానికి దాసరిపల్లి జయచంద్రరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో హరి నారాయణ, మార్కెట్ కమిటీ కార్యదర్శి నవీన్ కుమార్ రెడ్డి, ఏఈ ప్రకాష్, ఈవో ఆర్డి మోహన్ ప్రతాప్, పంచాయతీ కార్యదర్శి రామానాయక్, మార్కెట్ కమిటీ సూపర్వైజర్ బాలాజీ టీడీపీ నాయకులు సురేష్, కె వి రమణ,రవి, రెడ్డప్పరెడ్డి, బషీర్ ఆరు మండలాల నుంచి టీడీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మదనపల్లెలో విద్య,వైద్యాన్ని వ్యాపారంగా మార్చేశారు

### - సామాన్య ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్నారు - జిల్లా కలెక్టరుకు బివైఎస్ అధ్యక్షుడు పునీత్ వినతి



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** మదనపల్లె పట్టణంలో విద్య మరియు వైద్యాన్ని వ్యాపారంగా మార్చేసి ప్రజలను పీడిస్తున్నారని అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరికి బీవైఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పునీత్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ మదనపల్లెలో విద్యను,వైద్యాన్ని వ్యాపారంగా మార్చేసి ప్రజలను పీడిస్తూ నియమ, నిబంధనలకువిరుద్ధంగాస్కూళ్లు,కాలేజీలు హాస్పిటల్స్ నిర్వహిస్తున్న, యాజమా న్యాలపై చర్యలు తీసుకోవాలన్నారు. చాలా కళాశాలలో, పాఠశాలలో ఫీజుల పేరుతో విద్యార్థులను వేధిస్తు న్నారని దీంతో విద్యార్థులు వారి తల్లిదండ్రులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ సమస్యలపై ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేసిన ప్రయోజనం లేదన్నారు. ఇక ప్రవేట్ ఆసుపత్రుల్లో వైద్యం పేరుతో ప్రజలను దోచుకుంటు న్నారని, చాలా ఆసుపత్రుల్లో కనీస అర్హత లేనివారిని సిబ్బందిగా చేర్చుకొని వారి ద్వారా వైద్యం అందిస్తూ,ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతూ ఆసుపత్రులు నిర్వహిస్తున్నారని,ప్రవేట్ మరియు కార్పొరేట్ ఆసుపత్రుల్లో దోపిడీని తట్టుకోలేక ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్తే,అక్కడ సంబంధిత వైద్యులు లేరని,సంబంధిత పరికరాలు లేవని చెబుతూ సరైన సమయంలో సరైన వైద్యం అందించక ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మరి కొంతమంది ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది ప్రైవేట్ ఆస్పత్రులతో కుమ్మక్కై ఏ చిన్న సమస్యకు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లిన ప్రవేట్ ఆసుపత్రులకు రెఫర్ చేస్తూ ప్రజలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారన్నారు. వీటిపై ఎన్నోసార్లు ఎంతోమంది అధికారులకు ఫిర్యాదు చేసిన ఏమాత్రంపట్టించుకోవడంలేదని,సమస్యలు పరిష్కరించలేనప్పుడు ప్రజా సమస్యల పరిష్కారిక వేదిక నిర్వహించడంఎందుకని పునీత్ ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు ప్రజలను దోపిడీ చేస్తున్న విద్యాసంస్థలు,వైద్యసంస్థలయాజమాన్యాలపై చర్యలుతీసుకొని,ప్రజలప్రాణాలనుకాపాడమే కాకుండా ప్రజలసమస్యలనుతీర్చాలని పునీత్ విజ్ఞప్తి చేశారు.

# జగన్మోహన్ రెడ్డి రైతులను కలవడం నేరమా

### వైఎస్సార్సీపీ కార్యకర్తలపై లాలీఛార్జ్ అమ్మానుషం - వైఎస్ఆర్సిపి బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి విజయభాస్కర్



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** వైయస్ జగన్మోహన్ రెడ్డి రైతులను కలవడం నేరమా అని వైఎస్ఆర్సిపి బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి విజయభాస్కర్ పేర్కొన్నారు. బుధవారం నాడు మీడియాతో మాట్లాడుతూ వైయస్ జగన్ బంగారుపాళ్యంకు వస్తున్నారని తెలుసుకొని వెళ్తున్న మామిడి రైతులను, రోడ్డు వెంబడి వెళ్తున్న ద్విచక్ర వాహనదారులను సైతం పోనివ్వకుండా అడ్డు కోవడం సరైంది కాదన్నారు. అడుగు అడుగునా పోలీస్ చెక్ పోస్టులు పెట్టి రైతులను ప్రజలను పెద్ద ఎత్తున అడ్డుకోవడం సరైన పద్ధతి కాదన్నారు. జగన్ ప్రజాదరణ చూసి ఓర్వలేక కూటమి ప్రభుత్వం అప్రజాస్వామికంగా ప్రవర్తిస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం రైతులను ఆదుకోకపోగా మరియు ప్రతిపక్ష నాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి రైతులను పరామర్శించడానికి వస్తుంటే ఇంత దౌర్భాగ్యంగా కూటమి ప్రభుత్వం వ్యవహరించడం అమానుషమన్నారు. కేవలం రాజకీయ దురుద్దేశంతోనే కూటమి ప్రభుత్వం ఆంక్షలు పెట్టి అడ్డుకోవడమేందన్నారు. రైతులను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైనదన్నారు. ఇకనైనా కూటమి ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి పైన ఆంక్షలు విధించడం మానేసి ప్రతిపక్ష నాయకుడు అయినటువంటి జగన్మోహన్ రెడ్డికి పూర్తి రక్షణ కల్పిస్తూ ప్రజల్లో తిరగనివ్వాలి లేదంటే ప్రతి వైయస్సార్సీపి కార్యకర్త ఒక సైనికుడై జగనన్నకు అండగా నిలబడి రాష్ట్ర మొత్తం తిరగడానికి సిద్ధమవుతారన్నారు. ఇకనైనా కూటమి ప్రభుత్వం కనులు తెరిచి పోలీసులు రక్షణ కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ చట్టాలను రద్దు చెయ్యాలి

### నందలూరు మండలం సీఐటీయూ మండల అధ్యక్షురాలు యు. నాగరాజమ్మ

**నందలూరు, మేజర్న్యూస్:** జూలై 9న దేశ వ్యాప్తంగాజరుగుతున్నసమ్మెలోభాగంగా నందలూరు మండలం సీఐటీయూ మండల అధ్యక్షురాలు నాగరాజమ్మ ఆధ్వర్యంలో సమ్మె నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ దేశం లోని ఎన్డీఏ ప్రభుత్వం అధికారలోకి వచ్చాక కార్మికులకు మేలు కలిగించే 40 హక్కులను కాలరాస్తూ కార్మికులకు నష్టం కలిగించే 4 లేబర్ కోడ్ లను తీసుకొని వచ్చిందని కార్మికులకు 8గంటలపనిదినాన్ని12గంటలకు పెంచిందని 4లేబర్ కోడ్ లను రద్దు చెయ్యాలని లేకుంటే పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు లక్ష్మి ఇంకా అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ మిని వర్కర్స్ ఆశ వర్కర్స్ వీఆర్ఏ లు ఆటో కార్మికులు పాల్గొన్నారు.




# కూటమి ప్రభుత్వపరిపాలనలో ప్రజల్లో సంతోషం



**సంబేపల్లి మేజర్న్యూస్ :** కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలు సంతృప్తికరంగా ఉన్నారని టిడిపి నాయకులు కోటిరెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. బుధవారం దుద్యాల గ్రామంలోడోర్ టు డోర్ కార్యక్రమం చేపట్టారు. ప్రజల నుండి విశేషమైన స్పందన లభిస్తోందన్నారు .రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న డోర్ టు డోర్ కార్యక్రమాన్ని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి,సోదరులుడాక్టర్మండిప్లలిలక్ష్మీప్రసాద్ రెడ్డి ఆదేశాలుమేరకు పల్లంవాండ్ల పల్లె డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించారు ఎన్నికల లో ఇచ్చిన హామీల ప్రకారం పెంచిన పెన్షన్,ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం పథకాలు అందుతుండడంతో ప్రజలు హర్ష వ్యక్తం చేశారు. . ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు బ్రహ్మానందరెడ్డి, రెడ్డి శేఖర్ రెడ్డి, సహదేవ రెడ్డి, శివ మల్లు, పూజారి కిట్ట, రామచంద్రారెడ్డి, పల్లం సురేష్, పల్లం చిన్న వెంకటరమణ, పసలరాజశేఖర్,పల్లం వీర నాగయ్య, పల్లం రామనాథ,కొప్పు శేషయ్య,కొప్పు నంద, బండి నాగేంద్ర, పల్లం కృష్ణయ్య,కొప్పు వీరాంజనేయులు పాల్గొన్నారు.

# టీడీపీతోనే సంక్షేమ పథకాలు సాధ్యం..

### మండల అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి



**తంబళ్లపల్లె, మేజర్న్యూస్ :** తంబళ్లపల్లె మండలం రేణుమాకులపల్లి పంచాయతీ లోని బంధార్లపల్లె తోబాటు పలు గ్రామాలలో సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా కూటమి ప్రభుత్వం ఏడాదిలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను టిడిపి నాయకులు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. బుధవారం తంబళ్లపల్లె ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు మధుకర్ రెడ్డి, రాధాకృష్ణ శెట్టి ల ఆధ్వర్యంలో ఇంటింటికి అభివృద్ధి కరపత్రాలను పంచుతూ సంక్షేమ పథకాలు అందాయా లేదా విచారించి సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రామచంద్ర, తెలుగు యువత నియోజకవర్గ ఉపాధ్యక్షుడు నరసింహులు, మాదవగని, శివారెడ్డి, భయ్యా రెడ్డి, గండు రెడ్డప్ప టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుడు మృతికి నివాళులు అర్పించిన శ్రీకాంత్ రెడ్డి

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** రాయచోటి మండలం గొర్లముది వేడు గ్రామం బాలిరెడ్డిగారిపల్లెకు చెందిన ఉపాధ్యాయుడు బసిరెడ్డి వెంకట సుబ్బారెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. సుబ్బారెడ్డి భౌతిక కాయాన్ని బుధవారం వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి సందర్శించి నివాళులు అర్పించారు. ఆయన మృతిపట్ల సంతాపం తెలిపి వారి కుటుంబ సభ్యులనుపరామర్శించారు. మాజీఎంపిపి పోలు సుబ్బారెడ్డి, టిటిడి సలహామండలి మాజీ సభ్యుడు బసిరెడ్డి సిద్దారెడ్డి, మాజీ వైస్ ఎంపిపి గంగిరెడ్డి, సింగల్ విండోమాజీఅధ్యక్షుడు బసిరెడ్డి సుబ్బారెడ్డి, నాయకులు రాజారెడ్డి, చలమారెడ్డి, చెన్నకృష్ణారెడ్డి,బసిరెడ్డి పవన్ కుమార్ రెడ్డి, రవి శంకర్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, విశ్వనాథ రెడ్డి, మహేశ్వర, మనోహర్, శివ,మాదా చలపతి, వేముల వెంకటేష్ తదితరులు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.



# సిఐటియు, ఏఐటియుసి, ఆధ్వర్యంలో లేబర్ కోడులు రద్దు చేయాలని భారీ ర్యాలీ




**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె 11 కార్మిక సంఘాలు పిలుపు మేరకు , అన్నమయ్య జిల్లా, రైల్వే కోడూరులో బుధవారం ఉదయం, భారీ ప్రదర్శన, సిఐటియు, ఏఐటియుసి, ఆధ్వర్యంలో జరిగింది. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నిర్వీర్యం చేయడం కేంద్ర ప్రభుత్వానికి తగదు అంటూ కార్మిక సంఘాలు బగ్గు మన్నాయి లేబర్ కోడ్స్ రద్దు చేయాలని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, అంగన్వాడి ఆశ,స్కీం వర్కర్లని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ఎర్రజెండాల చేతబుని నిర్వహించిన ప్రదర్శన రైల్వే కోడూరు వీధులు ఎరుపెక్కాయి ఎమ్మార్వో ఆఫీస్ నుండి, టోల్గేట్ మీదుగా, పట్టణంలో బస్టాండ్ వరకు, ప్రదర్శన జరిగింది. సిఐటియు, ఏఐటీయూసీ, ఆధ్వర్యంలో సాగిన ర్యాలీ లో మా కోరికలు న్యాయమైన అంటూ నినాదాలు చేశారు. లేబర్ కోడులు రద్దు చేయాలని. 12 గంటల వద్దు, ఎనిమిది గంటల ముద్దు, కార్మికుల ఐక్యత వర్ధిల్లాలని. నినాదాలు చేశారు. ఈ సంద ర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షు సిహెచ్ చంద్రశేఖర్,, ఏఐటీ యూసీ జిల్లా అధ్యక్షుడు ఎం.గంగాధర్, మాట్లాడుతూ, కార్మికుల పోరాట సాధించుకున్న, చట్టాలను, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం, పెట్టుబడిదారులు కనుక్కోలంగా, నాలుగు లేబర్ కో డులు తెచ్చారన్నారు. కేంద్రం, 8 గంటల పనిని 12 గంటలకు పెంచడం, రాష్ట్ర ప్రభుత్వం 10 గంటలకు పెంచడం, దుర్మార్గం అన్నారు, కార్మికులకు, ఉద్యోగులకు, ధరల కనుగుణంగావేతనాలు పెంచమంటే పని గంటల పెంచి, జీతాలు తగ్గించారన్నారు. పీఎఫ్ ఈఎస్ఐ గ్రాడ్యుటి, బోనస్సు, తొలగిస్తున్నారు. పని గంటలు తగ్గించి, ఉత్పత్తి పెంచడానికి, కొత్తవారికి ఉపాధి కల్పించి, నిరుద్యోగసం స్పర్శరించాల న్నారు. ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకరణ చేయడం వల్ల ఉద్యోగులు నష్టపోతారన్నా రు స్కీం లో పనిచేసే, అంగన్వాడి, ఆశ, ఆన్ మేటర్, కనీస వేతనం, 26,000 ఇవ్వాలన్నారు. కార్మికులకు గ కలిసి వేతనం అమలు చేయాలన్నారు కాంట్రాక్ట్ ఔట్సో ర్సింగ్ రద్దుచేసి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఇవ్వాలన్నారు. పెంచిన విద్యుత్ ఛార్జీలు, పెట్రోల్ డీజిల్‌లో, నిత్యవసర ధరలు తగ్గించాలన్నారు. ఈ కార్యక్రమంలో, ఏపీ ఎన్జీవో, తాలూకా ప్రెసిడెంట్, పులిచెర్ల ఓబులేష్,పాల్గొని కార్మికుల చేస్తున్న ఆందోళన న్యాయమైన కోర్కెలని వారి పోరాటాలకు, సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, సిపిఐ ఏరియా కార్యదర్శి జ్యోతి చిన్నయ్య, ఓబులవారిపల్లి పార్టీ మండల కార్యదర్శి కామ్రేడ్ చింతల పూరి నాగమ్మ.వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ పండుగోలమని, ఏపీఎండిసి ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి పోకూరు.మురళి, ఏఐటీయూసీ అన్నమయ్య జిల్లా కార్యదర్శి కామ్రేడ్ కృష్ణ చైతన్య, ఏఐటీయూసీ అంగన్వాడీ యూనియన్ జిల్లాఅధ్యక్షురాలుకామ్రేడ్ సరోజినమ్మ నిర్మల జయలక్ష్మిఏవైఎఫ్ జిల్లా అధ్యక్షులు దార్ల రాజశేఖరబిల్డింగ్ వర్కర్స్ యూనియన్ రైల్వే కోడూరు అధ్యక్షుడు , పాండు రంగయ్య,నరసింహులుభాస్కర్ ,ఆశా వర్కర్ వర్కర్స్ యూనియన్ జిల్లా కన్వీనర్ రత్తమ్మ ,అధిక సంఖ్యలోకార్మికులు సంఘాల నాయకులుపాల్గొన్నారు.




# డిమాండ్ల సాధన కోసం సిఐటియు అంగన్వాడి వర్కర్లు ర్యాలీ

**రామాపురం మేజర్ న్యూస్:** దేశవ్యాప్త సమ్మెలో భాగంగా తమ కోర్కెల సాధనకోసంమండలంలోనిఅంగన్వాడీవర్కర్లుఆశవర్కర్లు సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం ర్యాలీ నిర్వహించారు మండలంలోని తాసిల్దార్ కార్యాలయం నుండి మూడు రోడ్ల కూడలివరకు ర్యాలీ నిర్వహించి అనంతరం మానవహారంగా ఏర్పడి తమ కోర్కెల సాధన కోసం నినాదాలు చేశారు ప్రధానంగా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కనీస వేతనం 25000 ఉండాలని ప్రభుత్వ రంగసంస్థలను పరిరక్షించాలని వారు డిమాండ్ చేశారు సిఐటియు జిందాబాద్ తమ డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి అంటూ నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలోఅంగన్వాడీటీచర్లుఆయాలుఆశ వర్కర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# అంగన్వాడీలకు కనీస వేతనం చెల్లించండి




**తంబళ్లపల్లె మేజర్‌న్యూస్ :**తంబళ్లపల్లె ఐసిడిఎస్ పరిధిలోని అంగన్వాడీలు సిఐటియు ఆధ్వర్యంలో తమ సమస్యల పరిష్కారానికి బుధవారం నిరసన ర్యాలీతో పాటు ఆందోళన చేపట్టారు. ఉదయం క్రాస్ రోడ్ నుండి తంబళ్ల పల్లె పురవీధుల్లో ర్యాలీతోపాటు వైయస్సార్ సర్కిల్లో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి వర్కర్స్ అండ్ యూనియన్ మహిళా నేత సులోచన మాట్లాడుతూ అంగన్వాడీలకు కనీస వేతనం 26000 చెల్లించాలని,లేబర్‌కోడ్స్‌రద్దుచేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలు పరిరక్షించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలోమండలంలోనిఅంగన్వాడీకార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

# చౌడేశ్వరి వృద్ధాశ్రమంలో అన్నదాన వితరణ



**వాల్మీకిపురం,మేజర్‌న్యూస్ :**అనాథలు,వృద్ధులనుఆదరించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిదీ అని అన్నదాన వితరణ కర్త గిరిబాబు అన్నారు. బుధవారం బజారువీధిలో కిరాణా షాపు నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్న గిరిబాబు,రజిత దంపతులు తమ కుమార్తె సాయి ప్రజ్వ 10వ జన్మదినాన్ని పురస్కరించుకొని స్థానిక చౌడేశ్వరి వృద్ధాశ్రమమునందు అన్నదాన వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా గిరిబాబు మాట్లాడుతూ మన సమాజంలో అనాథలు,వృద్ధులను ఆదరించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిదీనన్నారు. ప్రతి వ్యక్తీ తాను సంపాదించిన సంపాదనలో ఎంతో కొంత సమాజసేవకు ఉపయోగించాలన్నారు. అనంతరంవృద్ధులుచిన్నారికి ఆశీస్సులు అందజేశారు. కార్యక్రమంలోవృద్ధులతోపాటునిర్వాహకులు మంజుల పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో పేదలకు ప్రజలకు వరాలు

దాసరిపల్లి జయచంద్రరెడ్డి

**పెద్దమండ్యం, మేజర్ న్యూస్:** పెద్దమండ్యం మండలంలోని పాపేపల్లిలో బుధవారం తంబళ్లపల్లె నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన సుపరిపాలనలో భాగంగా "సుపరిపాలనలో తొలి అడుగు" కరపత్రాలతో ఇంటింటికి తెలుగుదేశంకార్యక్రమాన్ని బుధవారం రోజు ఉదయం తొలి అడుగు డోర్ టు డోర్ కార్యక్రమంలో 8వ రోజు మొదట పాపేపల్లిలో వెలసిన లక్ష్మి నరసింహస్వామిని దర్శించుకుని తరువాత డోర్ టు డోర్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ సంవత్సర కాలంలో ప్రభుత్వం ప్రజలకు చేసినమేలు..చేయబోతున్న మంచిని అడిగి తెలుసుకుని ప్రభుత్వం అందించే పథకాలుగురించివివరించారు. ఈకార్యక్రమంలోటిడిపినాయకులు గంగాధర్, తుమ్మల మహేశ్వర, ప్రసాద్, కాలేషా, నాగేశ్వర్ రెడ్డి, రామాంజులు, రఘురాం రెడ్డి, బావ జాన్, సుమన్, యుగంధర్ రెడ్డి, బూత్ఇంచార్జులు, యూనిట్ ఇంచార్జులు, కెఎస్ఎస్ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

